"ఎస్........మిస్టర్ చీఫ్!"

"ఇమ్మీడయట్‌గా ఆ గెస్ట్‌హౌస్‌ల్ని మారుపేరుతో బుక్ చేసుకోండి."

"ఓ.కె మిస్టర్ చీఫ్!"

"యంగ్ ప్యాలెస్‌లోంచి సిద్ధార్థ బయటికెళ్తున్న విషయం మీకు, నాకూ తప్ప మరెవరికీ తెలియడానికి వీల్లేదు."

"ఎస్ మిస్టర్ చీఫ్......"

"ఆల్ ది బెస్ట్" ఫోన్ పెట్టేశాడు అనంతమూర్తి ఎక్కడో వున్న మహంతకు ఇక్కడ టోపోగ్రఫీ,ఇక్కడ ప్రదేశాలు,వాటి వివరాలూ తెలియడం ఆశ్చర్యంగా వుందతనికి.

మహంత సిద్దార్థ ప్రోగ్రామ్‌లో ఆకస్మాత్తుగా ఎందుకుమార్పులు చేశాడు?

అతనికి ఎవరిమీదైనా అనుమానం వచ్చిందా?

కలవరపడ్డాడు అనంతమూర్తి

అప్పటికి అర్థరాత్రి 12-30 నిమిషాలయింది

* * * * * * * * * *

బొంబాయి........

హోటల్ తాజ్ఇంటర్‌కాంటిల్!

రాత్రి ఒంటగంటైంది.......

కారిడార్లోపచార్లుచేస్తున్నదేశ్‌ముఖ్‌నైట్ సూట్లోకంచు విగ్రహంలా వున్నాడు.

దూరంగా పి.ఎ. సుభాష్‌చంద్ర నుంచున్నాడు.

"ముస్సోరీకి,మనవాళ్ళను పంపించాను సర్! నిశాంత చర్చలమీద ట్వంటీఫోర్ అవర్స్ నిఘా వుంటుంది. ఆవసరమైన సమయంలో అమెకు తెలీయకుండానేమనవాళ్ళు ఆమెకు సహాయం చేస్తారు......." చెప్పాడు సుభాష్ చంద్ర.

"గుడ్" తలపంకించాడాయన.

తలెత్తి సుభాష్‌చంద్ర వైపుచూశాడు.

"మడ్ ఐలెండ్ తెలుసా?

"తెలుసు సార్! వర్సోనా ఏరియాలోవున్న మడ్ ఐలెండే కదా సర్?"

"ఎస్! ఆ ఐలెండ్‌లోవున్న ఫేమస్ హోటల్ ఏంటోతెలుసా?"

"రహీజా హోటల్ సార్......"

"రహీజా హోటల్‌లో ఒక స్పెషల్ కాటేజీనినా పేరు మీద బుక్ చెయ్యి."

"ఎస్ సర్......"

"ఈ బిజినెస్ వ్యవహారాలన్నీ రోజూవుండేవే.......! ఐ వాంట్ టు రిలాక్స్ మై సెల్ఫ్‌ని సేదదీర్చేవి వైన్‌ఆండ్ విమెన్! ఈ రెండే కదూ?"

మొట్టమొదటిసారి ఆయన నోటి వెంబడి ఆ మాటలు విని చకితుడయ్యాడు సుభాష్ చంద్ర.

"ఎస్ సర్.........." అలవాటుగా అనేశాడతను.

"సో..........డబ్బెంతయినా ఫర్వాలేదు........నాకు రోజుకో అమ్మాయి కావాలి......"

"రోజుకోమ్మాయా.....?!" పొడిపొడిగా వచ్చాయి సుభాష్‌చంద్ర నోట్లోంచి ఆ మాటలు.

"తీసికొస్తావా?"

"సర్! ఈ వయసులో మీరు.......గ్రేట్ ఇండస్ట్రియలిస్ట్‌గా మీకున్న పేరంతానాశనమైన పోతుంది సర్! పద్మవిభూషణ్ గా ప్రభుత్వం గుర్తించిన మీరు......" ఆవేదనను వ్య క్తం చేశాడాతను.

"నేను నీనుంచి సింపతీని కోరడంలేదు. బొంబాయి సినీ ఫీల్డ్‌లోనీకుతెలుసిన టాప్‌క్లాస్ హీరోయిన్స్‌వున్నారా.........?" డైరెక్టుగా అడిగాడు ఆయన.

"ఉన్నారు సర్! ఒక రాత్రికి టెన్‌లాక్స్‌తీసుకునే......."

"టెన్‌లాక్స్! స్మాల్ ఎమౌంట్! ఐ సిటీ దెమ్........"

"కానీ సర్.......మీకున్న రకరకాలుగా మీగురించి రాస్తారు సార్...........మీ ఇమేజ్........"

అతని మాటలకు పెద్దగానవ్వాడాయన ఆ నిశ్శబ్దం సమయంలో ఆ నవ్వు వింతగా, విచిత్రంగా వుంది.

"ఇప్పుడు నా ఇమేజ్ కన్నా, నా పగ, ప్రతీకారాలేనాకు ముఖ్యం. నాకున్న ఇమేజ్ నాలో రగులుతున్న అగ్నిని చల్లార్చగలదా? లేదు..........అయినా నేను వాళ్ళను రప్పించేది ఎంజాయి చేయడానికి కాదు."

"ఈ మధ్య మీ ఎత్తులు, ఎత్తుగడలూ అన్నీ అర్థంగాకుండా వుంటున్నాయి సర్" మెల్లగా అన్నాడు సుభాష్ చంద్ర.

"నా దగ్గరకు రోజుకో స్టార్‌లెట్ వస్తుంది. ఒకరోజు బొంబాయి నుంచి, ఇంకో రోజు మద్రాసు,కలకత్తా,ఎప్పటికప్పుడు ఆ విషయం పత్రికలకు తెలుస్తుంది."

"ఎలా?"

"పిచ్చివాడా! నువ్వే ఫోన్ చేసి చెప్తావ్. ఒకసారిఈ సెన్సేషనల్ న్యూస్‌కి అలవాటుపడ్డ రిపోర్టర్స్, మనకు తెలీయకుండా మడ్ ఐలెడ్ చుట్టూ ఫోటోగ్రామర్స్‌తో కాపలా కాస్తారు సో...........ఏ పేపర్ చూసినా దేశముఖ్, దేశ్‌ముఖ్.......విమెన్ వీక్‌నెస్‌తోకూడిన వార్తలే......"

"రిపోర్టర్స్‌లో కొంతమందిమీదగ్గరకురాలేక, ఆ అమ్మాయిల్నిపట్టుకొనిఇంటర్వ్యూ చేస్తారు సర్! అలాంటప్పుడు..................ఊరికే సరదాగా ఆయన దగ్గరకు వెళుతున్నామని వాళ్ళు చెప్పేస్తే?" సందేహాన్నివ్య క్తం చేశాడు సుభాష్‌చంద్ర

ఆ మాత్రం డేరింగ్‌గా రిపోర్టర్స్ ఇంటర్వ్యూ ఇచ్చే నటీమణీలేరా మనకి?"

"ఉన్నారు సర్......."

"ఎవరు?"

" పూజాబేడి..........సెన్సేష్యనలిస్ట్........కామసూత్ర కండోమ్స్‌లో నటించింది."

"ఎవరు? కబీర్‌బేడీ డాటరా?"

"ఎస్ సర్! మన ప్రొడక్ట్స్ రెండు సార్లు మోడల్‌గా పనిచేసింది సార్!"

"ఐ వాంట్ రియల్ సెన్సేషనల్ ఇంటర్వ్యూ! మానేజ్ చెయ్యి" నవ్వుతూ చెప్పాడాయన.

"ఇంతకీ ఇదంతా ఎందుకుసార్?" భయం భయంగా అడిగాడు సుభాష్‌చంద్ర చెప్పిందిచేయటమే తప్ప,ఇంతవరకూ ఎందుకని అడగలేదతను.

"ఇలాంటి ప్రశ్న నన్ను నువ్వు వేయడం ఇదే మొదటిసారి కదూ?"

ఆయన ప్రశ్నకుబిత్తరపోయాడు సుభాష్‌చంద్ర.

అప్పుడు సరిగ్గా 1-30నిమిషాలైంది.

బొంబాయి నగరం చీకటిలో నిద్రపోతోంది.

* * * * * * * * *

ఒక పగ ఆకృతి దాల్చడానికి అప్పటికి కొన్ని గంటలే టైమయింది.

ఒక ఆశయ కుట్మం వికసించడానికి అప్పటికి కొన్ని గంటలే టైముంది.

వ్యాపార మహా ఆకాశంలో-

రెండు మేథస్సులు ఢీకొంటున్న సమయం అది!

ప్రేమతో కొత్త చరిత్రను లిఖించడానికి ఒక వ్య క్తి పూనుకున్న క్షణమది.........

ద్వేషంతో రక్తచరిత్రను చెరిపెయ్యడానికి ఒక వ్య క్తి దీక్షబూనిన క్షణమది.......

తరతరాల పేదరికపు ఆక్రోశం ఆడిస్తున్న రాక్ష ఆటలో దిగంతాల్ని శాసిస్తూ, మానవత్వపు పరిమాళాల్ని ప్రపంచానికిచాటడానికి ఒక వ్య క్తి మేకప్ చేసుకుంటున్న వింత క్షణాలవి!

టెన్షన్.........................టెన్షన్.............

టెన్షన్ తో గడియారపు లేలకంలా కాలం కదులుతోంది.

* * * * * * * *

ముహూర్తం 5-40 నిమిషాలు

బొంబాయి ఎయిర్‌పోర్ట్‌లో, న్యూఢిల్లీకి వెళ్తున్న ఇండియన్ ఎయిర్‌లైన్స్ ఫ్లైట్ రన్‌వే మీద పరుగులుతీసి-

తెల్లటిపక్షిలా ఎగిరింది.

అదే సమయంలో-

దేశ్‌ముఖ్  బొంబాయి శివార్లలోని మడ్ ఐలాండ్‌లోని రహీజా కాటేజీలోకి ప్రవేశించాడు.

సరిగ్గా.....

అదే సమయంలో............

ముస్సోరీలో...........

యంగ్ ప్యాలెస్‌లోని సిద్ధార్థ సంతోషంగా షవర్‌బాత్ చేస్తున్నాడు.  అతని మనసులో మెదులుతున్నఊహలు చాలా విచిత్రంగా వున్నాయి.

రోడ్డు మీద తనకు కన్పించిన మొట్టమొదటి మనిషి దగ్గర కారాపి పలకరించాలి? అతన్ని ఇంటర్వ్యూచేయాలి.

రోడ్డు కారు దిగిపోయిపరుగెత్తాలి.........ఆలిసిపోయేంతవరకూ పరుగెత్తాలి. దాహం వేసినంతవరకూ పరుగెత్తాలి నేలమీద మట్టినిఆకాశంలోకివిసురుతూ.......

రాళ్ళను విసురుతూ.........

వాటర్ ఫాల్స్ నీళ్ళలో తడుస్తూ........

ఎక్స్‌యిటింగ్‌గా వుందతనకి.

మొట్టమొదటిసారి గుడ్డుల్లోంచి పిల్ల బయటికొస్తున్న అనుభవంలాంటి అనుభవం.

పూలరెక్కల మీద మరిమళం రూపు దిద్దుకున్న అనుభవం.

అకాశంలోంచి నీటి బిందువు నేలమీద పడి సముద్రంలా మారిన అనాది అద్భుత దృశ్యమది.

సిద్ధార్థ.........

పాదరసం కలర్ సూట్లో పగడాల బొమ్మలా వున్నాడు. మానవ ప్రపంచాన్ని చూడడానికి పేరు తెలీని వింత గోళం నుంచి దిగిన అందాల రాజకుమారుడిలా వున్నాడు.

యంగ్ ప్యాలెస్‌లోంచి బ్లూ కలర్  మారుతీకారు బయటకొచ్చింది.  ఆ కార్లోబ్యాక్ సీట్లోవున్నాడు సిద్ధార్థ బ్యాక్ డోర్ మిర్రర్స్ క్లోజ్‌చేసివున్నాయి.

సాధారణంగా అనంతమూర్తి బయటికెళ్ళేప్పుడు ఆ కారునే వాడతాడు.  కారు డ్రయివర్‌కు బదులుగా డ్రయివర్ సీట్లోనంతమూర్తి కూర్చున్నాడు.

ప్యాలెస్ ఇనుప గేట్లు తెరుచుకున్నాయి.

కారురోడ్డు మీదకొచ్చింది. అరవయ్‌మైళ్ళ స్పీడుత కారు మెయిన్‌రోడ్‌లో పరుగులుతీస్తోంది.

అప్పుడు సమయం.........

సరిగ్గా 10.10నిమిషాలయ్యింది.

*     *     *     *     *     *     *     *     *     *     *     *

అదే సమయంలో...........

న్యూ ఢిల్లీ నుంచి ముస్సోరీ వచ్చే హైవే రోడ్డు ప్రైవేట్ టాక్సీ డ్రయివర్.

ఎయిర్‌పోర్ట్‌లోంచి బయటికొచ్చిన ఆమెను చూసి మొదట హిందీనటి రేఖ అనుకున్నాడు. దగ్గరనుంచి చూసి రేఖసిస్టరనుకున్నాడు.  కాదని ఆ తర్వాత తెలుసుకున్నాడు.

ఆవిడ ఒక్కసారితన టాక్సీ ఎక్కితే చాలనుకున్నాడు

"ముస్సోరీ చల్తే..........."

జవాబు చెప్పకుండా ఆ మాటలకు మైమరచిపోయి బ్యాక్ డోర్ తీసి వినయంగా పట్టుకున్నాడు ఆ టాక్సీ డ్రయివరు.

జలపాతంలా ఎగురుతున్న జుత్తు, ప్రపంచాన్ని తన కనుచూపు, శాసించడానికి సిద్ధంగా వున్న కళ్ళు, పెదిమల అందాల్ని చూసి సిగ్గుతోతడబడే మాటలు.

గంధం రంగుచీర, కుంకుమ రంగు జాకెట్.

ప్యారిస్ సుందరికి చీర, జాకెట్ కట్టినట్టుగా వుంది.

ఎయిర్‌పోర్ట్‌ని క్షణంకాలం కదలకుండా చేసిన ఆ అందాల ప్రతిమ నిశాంత.

"మీదే వూరు? ప్యారిసా? లండనా?" నెమ్మదిగా, గౌరవంగా, ఆసక్తిగా అడిగాడు టాక్సీ డ్రయివరు టాక్సీ కొంత దూరం వెళ్ళాక.

కళ్ళతోనే నవ్వింది నిశాంత.

"గంగిరెడ్డిపల్లె" మెల్లగా చెప్పింది.

అది హిందీయో, ఉర్దూ పదమో, పార్సీ పదమో తెలీక కన్‌ఫ్యూజ్ అయ్యాడు ఆ టాక్సీ డ్రయివరు తను తెలుగులో మాట్లాడితే ఆ డ్రయివర్  కన్‌ఫ్యూజవుతాడు నిశాంతకు తెలుసు.

లేత మంచుని చీల్చుకుంటూ గాలి.......

నిశాంత రిస్టువాచ్ చూసుకుంది ఒకింత అసహనంగా.

*     *     *     *     *     *     *     *     *     *     *     *

నీరెండలో కలుస్తున్న  చల్లటి గాలి వింత స్పర్శ నునువెచ్చగా వుంది అటూ

గాల్లో ఎగురుతున్న అంతంత పెద్ద దూది దిబ్బల్లా, మంచుమేఘాలు..........

డెహ్రాడూన్, ముస్సోరీ టూరిస్ట్ గైడ్ తీసి మ్యాప్‌ను చూసింది నిశాంత.

"ముస్సోరీ పన్నెండు గంటలకు చేరగలమా?" సంశయంగా అడిగిందామె.

"ఒక పావుగంట ముందుగానే తీసికెళ్తాను మేడమ్ " గేరు మారుస్తూ చెప్పాడు డ్రయివర్

దూరంగా హిమాలయాలు..........ఇంకో పక్కన శివాలిక్ కొండలు.......

విచిత్రంగా  కన్పించే వేషధారణతో రోడ్డు పక్కన నడుస్తున్న పల్లె జనం........

నలభయ్ నిమిషాలు గడిచాయ్

టాక్సీ కంటోన్ మెంటు ఏరియా దాటుతోంది. డూన్ స్కూల్ పేరు కనబడగానే ఆసక్తిగానే ఆసక్తిగా తలవంచి చూసింది నిశాంత.

ఆ తర్వాత.......

సెంట్రల్  బ్రెయిలీ ప్రెస్......గబగబా టూరిస్టు గైడ్ తిరగేసింది నిశాంత.

అంధుల కోసం బ్రెయిలీ లిపిలోపుస్తకాలు ఆ ప్రెస్‌లోనే తయారవుతాయి. హెల్లెన్‌కెల్లెర అనే అమెరికన్  మహిళ తన విషాద జీవితం మరొక వ్య క్తికి రాగూడదనే కోరికతో ఇండియా వచ్చి ఆ ప్రెస్‌ను ఏర్పాటు చేసింది.  హెల్లెన్‌కెల్లేర్ పుట్టుకతోనే మూగతనం, చెవిటితనం అంధత్వంతో పుట్టింది. తనలా జీవశ్చవాల్లా మూగవారు, చెవిటివారు, అంధులు బాధ పడకూడదనే వుద్దేశ్యంతో ఇండియా వచ్చి అప్పటి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ కలిసి రాజ్‌పూర్ రోడ్‌లో ప్రెస్‌ను ఏర్పాటు చేసింది.

ఆ ప్రెస్ బోర్డు చూడగానే నిశాంతకు దేశ్‌ముఖ్ పిల్లలిద్దరూ గుర్తుకొచ్చారు.

ప్రపంచాన్ని శాసించే డబ్బుకు కూడా  అందని, పరిష్కరించలేని సమస్య.

డెహ్రాడూన్ సిటీలోంచి వెళుతోంది టాక్సీ.

షహరన్‌పూర్ చౌక్, క్లాక్‌టవర్, దిలారామ్ బజార్ దాటాక టాక్సీ సడెన్‌గా ఆగిపోయింది.

చేతిగడియారం వైపు చూసుకుంది నిశాంత.

పదకొండూ ఇరవయ్ నిమిషాలు.

గబుక్కున తన హేండ్‌బ్యాగ్‌లోనున్న సిద్ధార్థ  ప్రోగ్రామ్ షీట్‌ని తీసింది.

పన్నెండు గంటలకు సిద్ధార్థ డెహ్రాడూన్. ముస్సోరీ రూట్లో భట్టాఫాల్స్‌కివస్తాడు సిద్ధార్థ.

అక్కడ సిద్ధార్థ గడిపేది ఇరవయ్ నిమిషాలు మాత్రమే.

సెక్యూరిటీ మధ్యనుండే సిద్ధర్థను తనుఆకర్షించగలుగుతుందా?

ఎలా............సిద్ధార్థను ఆకర్షించాలంటే?

అప్పటికప్పుడు ఒక పకడ్బందీ ప్లాన్‌కు రూపకల్పన చేస్తోంది నిశాంత బ్రెయిన్.

"ఇంజన్‌లో ట్రబుల్‌మేడమ్! ఒక్క టెన్ మినిట్స్" అలా అంటున్న  అతనివైపు

చిరాగా చూసింది

"నువ్వేం చేస్తావో నాకనవసరం.......సరిగ్గా పన్నెండు గంటలకి.......నేను ముస్సోరీయాలో వుండాలి."

ఆ మాటలు వినిపించుకున్నాడోలేదో తెలీదు. డ్రయివర్ తన పనిలోతనున్నాడు.

అయిదునిమిషాలు.......పది నిమిషాలు గడిచాయి.

వాతావరణం ఆహ్లాదంగా వున్నా, నిశాంత అవ్వేవీ పట్టించుకునే పరిస్థితిలోలేదు కాలుగాలిన పిల్లిలా తిరుగుతోందామె.

"రెడీ మేడమ్!"బోనెట్‌నిక్లోజ్ చేసి,డ్రైవింగ్ సీట్లోకొచ్చి కూర్చుంటూ అన్నాడు డ్రైవర్. వెంటనే టాక్సీ స్టార్టయింది.

నిశాంత మనసు కుదుటపడింది.

ఇరవై నిమిషాలు గడిచాయి. టాక్సీ ముస్సోరీ రూట్లోకి అడుగుపెట్టింది.

టూరిస్ట్ మేప్‌ను తీసిపరిశీలిస్తోంది ఆమె.

ఒకవైపు భట్టాఫాల్స్ వెళ్ళే దారి. రెండో వైపు ముస్సోరీ సిటీలోకి వెళ్ళేదారి.

చేతివాచీ వైపు చూసింది అమె. పన్నెండు పదిహేను నిమిషాలు

రెండు దారులకు మధ్య వంతెన.

ఆ వంతెన మీదుగా వెళ్తోంది టాక్సీ.

ప్రస్తుతం సిద్ధార్థ భట్టాఫాల్స్‌లో వుంటాడు. మరో పది నిమిషాల్లో ఈ దారంట వస్తాడు.

రోడ్డు ప్రక్కన చిన్న గుడి, ఆడా,మగా, పిల్లలు వెళుతున్నారు.

"డెహ్రాడూన్ నుంచి భట్టాఫాల్స్ మీదుగా ముస్సోరీకి రూటుండగా ఆ దారంట తీసుకొచ్చావేం?" సీరియస్‌గా అడిగింది నిశాంత.

"ఆ రూట్లో తీసుకురమ్మని మీరు చెప్పలేదు గదా" టాక్సీని స్లో చేస్తు అన్నాడు డ్రైవర్.

షార్ప్ టైల్వ్‌కి, ముస్సోరీ సిటీలో వుండాలని చెప్పాను నేను.......ఇంకో నలభై నిమిషాలు జర్నీ చేస్తే తప్ప మనం ముస్సోరీ  వెళ్ళలేం. అవునా?" కోపంగా అడిగింది ఆమె.

"ఈ రోడ్లను చూసారా........అందులో నూ కారు ట్రబుల్."

డ్రైవర్ మాటలకు కోపం వచ్చింది నిశాంతకు.

"టాక్సీ ఆపు ఇంజన్ కండిషన్లో వుందో, లేదో ఢిల్లీలోనే చూడాల్సిన బాధ్యత నీది. నేషనల్ హైవే వుండగా, డెహ్రాడూన్ సిటీలోంచి, ఇరుకు దారుల్లోంచి ఎందుకు తీసుకొచ్చావ్?"

"అయినా గంట లేటైతే ఏం కొంపలు మునిగిపోతాయ్ మేడమ్"  డ్రైవర్ క్కూడా కోపం వచ్చింది.

రోడ్డు మీద వెళుతున్న జనం వాళ్ళవేపే వింతగా చూడడం మొదలు పెట్టారు.  అదే దారంట వెళుతున్న రెండు టాక్సీలో సడన్‌గా ఆగిపోయాయి.

వాటిల్లోంచి ఇద్దరు

నిశాంత టాక్సీలోంచి సూట్‌కేసుతో దిగిపోయింది. చేతి వాచీ వైపు చూసుకుంది. పన్నెండు నలభై నిమిషాలు.